బంగాళా దుంప లేదా అయితే ఇంట్లో కోడి గుడ్డు ఉంటే వెంటనే పగుల గొట్టి పచ్చ సొనను వేరు వేసుకొని పచ్చ సొనను కాలిన బొబ్బల మీద రాయండి. బొబ్బలు త్వరగా తగ్గి పోతాయి.

— ముద్దా విజయలక్ష్మి.

## మీకు తెలుసా?

1. తాబేళ్ళు 275,000,000 సంవత్సరాలు క్రితం నుంచి వున్నజాతి.
2. ఆస్ట్రేలియా దేశంలో జనాభాకి పదిరెట్లు గొర్రెలే వున్నాయి.
3. సగటు మానవుడి మెదడు మూడు పౌండ్లు బరువుంటుంది.
4. ఆస్ట్రేలియా దేశపు వానపాములు సుమారు 10 అడుగుల పొడవు పెరుగుతాయి.
5. ఆహార ప్రక్రియలో మనిషి ఉదరంలో హైడ్రోక్లోరిక్ ఆమ్లం ఎంతో శక్తివంతమైనదంటే ఒక మేకుని సైతం కరిగించగలదు.
6. ఆంగ్ల భాషలలో 'ద' లేదా 'ది'(THE) అనే పదం అన్ని పదాలకన్నా ఎక్కువసార్లు వినియోగించబడుతుంది. ఆఫ్(OF) మరియు అండ్ (AND) అనే పదాలు దాని తర్వాతే.
7. పంచదార తియ్యదనం పిల్లులకు తెలీదు.
8. పిల్లుకి, కుక్కలకి జంటను కుదిర్చి వివాహం చేయు సంస్థ ఒకటి అమెరికాలో వుంది.
9. సర్ విన్‌స్టన్ చర్చిల్ అనేక సినిమా స్క్రిప్టులను వ్రాసారు.

— సేకరణ: బి.ఎస్.ఎస్. ప్రసాద్.



### నేర్చుకోవాలి

మొదటిరాత్రి భర్తని సిగ్గు సిగ్గుగా అడిగింది భార్య—

'ఏమండీ... ఇప్పుడు మనం ఏం చెయ్యాలి?'

''పెళ్ళికిముందు నువ్వు నాకు రాసిన ఉత్తరాల్లో చాలా తప్పులున్నాయి. అంచేత 'గ్రామర్' నేర్చుకోవాలి'' పుస్తకం తెరుస్తూ చెప్పాడు 'టీచర్ భర్త.

—అగస్త్యప్రగడ హేమంత

# పతనం

## మినీ కథ

ఒసేయ్ కాంతం... కాంతం... ఎక్కడున్నావే? అంటూ హడావిడిగా ఇంట్లోకొచ్చాడు మన్మధరావు.

''ఏంటండి మీ హడావిడి? అసలే దిక్కుతోచక వస్తుంటే'' అంటు కాలుగాలిన పిల్లిలా గదిలో పచార్లు వేస్తు కనిపించింది కాంతమ్మ.

''ఉదయాన్నే బ్రహ్మాండమైన శుభవార్త తెలిసిందే. వింటే ఎగిరి గంతేస్తావు, ఇక నీకు ఏ గొడవ వుండదు, నీ కష్టాలన్ని గట్టెక్కినట్టే'' అంటూ ఆనందంగా చెప్పాడు మన్మధరావు.

''జరిగినదాన్ని తల్చుకుంటే నాకసలే కాళ్ళు చేతులు ఆడ్డం లేదండి. అసలేం జరిగిందో వివరంగా చెప్పండి'' అంటూ విలవిలలాడింది కాంతమ్మ.

మన వీధి చివర 'అది' లేదూ?

''అదేవతండి?''

''ఆ పాపారావుగాడి పెళ్ళాం మీరా'' అన్నాడు మన్మధరావు.

అయోమయంగా ''ఏ మీరా'' అంది కాంతమ్మ.

''అబ్బా... అదేనే... నువ్వు రోజు గొడవ పడతావు మాడు. ఆ టిక్కుటిక్కుల వన్నెలాడి మీరా...'' అన్నాడు మన్మధరావు.

''ఆ... ఏమయిందండి?''

''మన పక్క వాటాలో విన్నగాక మొన్న దిగిన ఆ పోకిరి కుర్రాడు రాజేష్‌తో లేచిపోయిందే! ఊరంతా ఒకటే గుసగుసలు. ఇక నీకు దాని పీడ విరగడయింది. అటు పాపారావుగాడి తిక్క బాగా కుదిరింది. నాకు మాత్రం ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించినంత ఆనందంగా వుంది' అన్నాడు మన్మధరావు.

''బాగుందండి మీ వర్స. గుడ్డిదానికి మందమతి మొగుడు తోడైనట్టు.''

''అదేంటే ఆనందించాల్సిన టైంలో నీ దిక్కుమాలిన దిక్కు సామెతలు.''



''ఏం చెప్పమంటారండీ. జరిగిన దానికి ఊళ్ళో ఎంత అవమానం? తల్చుకుంటేనే గుండె తరుక్కుపోతుంది!''

''అదెవరితో లేచిపోతే మనకేంటే అవమానం. ఇంకేం మాట్లాడకు. ఇప్పుడే స్వీట్స్ తీసుకొచ్చి పంచుతామందు'' అంటూ ఆనందంగా బయలు దేరబోయాడు మన్మధరావు.

''పంచుతారు... పంచుతారు... మీ మందమతి కాకులెత్తుకుపోను. అసలు లేచిపోయింది మీరనుకుంటున్న మీరా కాదు...''

''మరెవరే?''

''విన్నగాక మొన్నటి నుండి పరికిణీలు వేసుకుంటున్న మన... మన... పాప 'మీనా' అండి 'మీనా'...'' భోరున విలపించింది కాంతమ్మ.

అంతే... మన్మధరావు ఎవరెస్టు పై నుంచి పాతాళంలోకి పడిపోయాడు.

గుజ్జుల వెంకటకృష్ణారెడ్డి

## కరిష్మా చిరాకు



అజయ్ దేవ్‌గణ్ కి రవీనా మధ్య ఏం వున్నాయో అవన్నీ వాళ్ళ సొంత వ్యవహారాలు. నేను పడిబోతుంటే పట్టుకున్న అజయ్ దేవ్‌గణ్ ని నేనెంతో రుణపడి వున్నాను. కాని నన్ను పట్టుకున్నంత మాత్రాన అజయ్ కు, నాకు మధ్య ఏవో వున్నాయని రవీనా ఎందుకు వాగడం? తన పని తాను చేసుకోవచ్చుగా— అని విరుకుపడింది కరిష్మాకపూర్.